

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 229 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 21 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఆ జిల్లాను వణికిస్తున్న చిరుత పులులు..



ముస్తఫానగర్ శివారు ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు గ్రామస్థులు

గ్రామంలోకి వచ్చి దాడి చేస్తుందేమోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

రాజన్న సిరిసిల్ల: కొన్ని నెలలుగా చిరుత పులుల సంచారం జిల్లా వాసులను కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మనుషులు, మూగజీవాలపై దాడులు చేస్తూ తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ శివారు ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు గ్రామస్థులు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇవ్వాలని గవర్నర్ నిర్ణయం



ఈ నెల 26న పురస్కారాలు అందించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

పురస్కార గ్రహీతల్లో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహా పలువురు

గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది.

## హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ



ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైడ్రా

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన రంగనాథ్

సాయంత్రం ఆరు గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో గల హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది.

## టీడీపీ నేతలకు కీలక ఆదేశాలు..




- యువగళం పాదయాత్ర ద్వారా తనలోని నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారని టీడీపీ నేతలు
- టీడీపీ నేతలు వరుసగా విజ్ఞాపనలు చేస్తుండటంతో టీడీపీ హై కమాండ్ ఈ చర్యలకు
- ఆ పదవికి లోకేశ్ వందశాతం అర్హులేనని యువగళం పాదయాత్ర ద్వారా తనలోని నాయకత్వ

అమరావతి: మంత్రి నారా లోకేశ్‌ను ఏపీ ఉప ముఖ్యమంత్రిని చేయాలన్న విజ్ఞాపనలు తెలుగుదేశం పార్టీలో రోజురోజుకూ ఊపందుకుంటున్నాయి. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి శనివారం కోరిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనను సమర్థిస్తున్న మిగతా..2లో

## యువత రాజకీయాల్లోకి రావాలి: చంద్రబాబు


- ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని అన్నారు.
- 2047 నాటికి తెలుగువారు గొప్పగా ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.
- తెలుగు వారికి నైపుణ్యం, పట్టుదల ఎక్కువ అని చంద్రబాబు
- యువతలో నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం



వివరాలు 2లో..

అమరావతి: అన్ని దేశాల్లో తెలుగువారు రాణించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజకీయాల్లో యువతను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. దాదాపు అన్ని దేశాల్లో తెలుగువారి ముద్ర ఉంటుందని చెప్పారు. తెలుగువారు ఎక్కడైనా రాణించగలుగుతారని అన్నారు. తెలుగు వారికి నైపుణ్యం, పట్టుదల ఎక్కువ అని చంద్రబాబు తెలిపారు. తాను గతంలో రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు మీరంతా మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. చాలా దేశాల్లో ఉన్న తెలుగువారు నిరసన తెలిపారని చెప్పారు. కూటమి గెలుపులో ఎన్ఆర్ఐల పాత్ర ఎంతో ఉందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. యువత ఎప్పుడూ భవిష్యత్ దిశగా ఆలోచించాలన్నారు. సంపద సృష్టించడం కష్టం కాదని చెప్పారు. 2047 నాటికి తెలుగువారు గొప్పగా ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు రావాలని అన్నారు సీఎం చద్రబాబు. ఎక్కడికి వెళ్లినా మూలాలు మరిచిపోకూడదని చెప్పారు. యువతలో నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా..

## విశాఖలో హోంమంత్రి పర్యటన..



### పిఎస్‌లో ఆకస్మిక తనిఖీలు

- నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు హోంమంత్రి.
- గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు హోంమంత్రి.
- వైసీపీ పాలనలో ప్లాంట్ కోసం ఆఖరి రోజు కూడా రాజీనామాలు చేశారని విమర్శించారు.

విశాఖపట్నం, జనవరి 20: హోంమంత్రి వంగలపూడి అనిత విశాఖలో పర్య టిస్తున్నారు. ఈ సందర్భంగా గోపాలపట్నం మిగతా..2లో

## కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ఫోకస్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ విచారణ

కేసీఆర్ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని ఒప్పుకున్నారు.

వచ్చే నెల వరకు అధికారులు, కాంట్రాక్టు సంస్థల విచారణ పూర్తి చేయాలని నిర్ణయించింది



2లో

హైదరాబాద్, జనవరి 20: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఒక వైపు విచారణ.. మరోవైపు రిపోర్ట్ తయారీపై కాళేశ్వరం కమిషన్ ప్రధానంగా దృష్టిపెట్టింది. ఇప్పటి వరకు జరిగిన విచారణపై ప్రాథమిక నివేదికను కమిషన్ సిద్ధం చేసింది. దాదాపు 208 పేజీలతో కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ నివేదికను సిద్ధం చేశారు. విచారణ పూర్తయిన తర్వాత ఫైనల్ రిపోర్ట్ ఇచ్చేందుకు కమిషన్ ప్రిపేర్ అవుతున్నారు. వచ్చే నెల వరకు అధికారులు, కాంట్రాక్టు సంస్థల విచారణ పూర్తి చేయాలని నిర్ణయించింది. అనంతరం మార్చ్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు ఈటల రాజేందర్‌ను కమిషన్ విచారణకు పిలవనుంది. ఇక ఫైనల్‌గా మార్చ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు పిలిచే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా కాళేశ్వరం ఇంజనీర్లు, అధికారులు కేసీఆర్ పేరు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని ఒప్పుకున్నారు. దీంతో కేసీఆర్‌ను కూడా ప్రశ్నించాలని కమిషన్ నిర్ణయం తీసుకుంది. మార్చ్ నెలాఖరి కల్లా ప్రభుత్వానికి నివేదిక అందించేలా కమిషన్ చైర్మన్ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు, డిజైనర్లను విచారించి స్టేట్‌మెంట్లను రికార్డు చేసిన కమిషన్.. ఇక ఆనాటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై దృష్టిసారించింది. అందులో ప్రధానంగా కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్, ఆనాడు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా..2లో

## అమెరికా టు ఇండియా...



ఈ నెల 16న హిమానీ మోర్‌తో నీరజ్ చోప్రా పెళ్లి

2 రోజుల తర్వాత సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన జావెలిన్ త్రోయర్

దీంతో నీరజ్ పెళ్లాడిన హిమానీ ఎవరా అని వెతికేపనిలో నెటిజన్లు

వారిద్దరూ మొదట కలుసుకుంది యూఎస్‌లోనేనని తెలిపిన నీరజ్ బంధువు సురేంద్ర

వారి మధ్య ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారిందని వెల్లడి

ఇరువురి కుటుంబాల ఆమోదంతో రెండు నెలల క్రితం పెళ్లి నిర్ణయం


## ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళిన లోకేశ్
- జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం
- అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్
- ప్రాజెక్టులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని హామీ

జ్యూరిచ్ లో మంత్రి లోకేశ్ ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు




వివరాలు 2లో..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో మిగతా..2లో

## లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్ రేవంత్..?

- ఏం పీకినవ్ సంవత్సరంలో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.
- కేసీఆర్ మన భవిష్యత్ కోసం పెట్టుబడి పెట్టిండు అని కేటీఆర్ స్పష్టం చేశారు.
- తులం బంగారం ఇచ్చావా.. స్కూటీ ఇచ్చావా.. మరి ఏం పీకినవ్ వన్ ఇయర్‌లో..
- కేసీఆర్ సాగునీరు తెచ్చిండు, మంచినీరు మంచిగా చేసిండు.




వివరాలు 2లో..

హైదరాబాద్ : ఈ ఏడాది కాలంలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏ పీకినవ్ రేవంత్ రెడ్డి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఒక కొత్త ఇటుక పెట్టినవా, ఒక కొత్త పైప్ లైన్ వేసినావా, ఒక కాలువ తవ్వినవా, ఒక కార్మికుడికి లాభం తెచ్చవా, ఒక ఆడబిడ్డకు రూ.2500 ఇచ్చావా, తులం బంగారం ఇచ్చవా..? ఏం పీకినవ్ సంవత్సరంలో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా హామీలు ఇచ్చింది.. హామీల అమలు కోసం నిలదీస్తే మీకు జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. కేసీఆర్ అప్పులపాలు చేసిపోయారు అని చెబుతుండ్రు. ఈ తప్పుడు ప్రచారాన్ని, పనికిమాలిన వెధవ ప్రచారాన్ని తప్పికొట్టాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లు మాట్లాడే మాటలు పచ్చి బక్వాస్ మాటలు, బోగస్ మాటలు. ఎలా అంటే.. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు

## పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీసుపై ఒక డ్రోన్ ఎగరడం కలకలం సృష్టించింది.




- ఆ డ్రోన్ ఏపీ ఫైబర్ నెట్ సంస్థదిగా తేల్చారు.
- పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉందని
- పవన్ కల్యాణ్ భద్రతపై చాలా రకాల అనుమానాలు

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతపై పలు అనుమానాలు వస్తున్నాయి. ఆ మధ్య పార్వతీపురం మన్యం జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన సమయంలో నకిలీ ఐపీఎస్ ప్రత్యక్షమవ్వడం టెన్షన్ పెట్టిస్తే.. మిగతా..2లో

## నీళ్ల మంత్రి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట.. హరీష్ ఫైర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రుల మాటలు కోటలు

పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితిని కల్పించిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి అని

హైదరాబాద్, జనవరి 20: సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కడం కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

జ్యూరిచ్ హిల్టన్ హోటల్లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. పలువురు పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు బృందం భేటీలు నిర్వహించింది. ఏపీ ఫార్మా రంగంలో పెట్టుబడులకు సహకరించాలని.. స్విస్ రాయబారి మృదుల్ కుమార్‌ను చంద్రబాబు బృందం కోరారు. అనంతరం తెలుగు కమ్యూనిటీతో చంద్రబాబు 'మీట్ అండ్ గ్రీట్' నిర్వహించనున్నారు. జ్యూరిచ్ నుంచి దావోస్‌కు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.

### కూటమి గెలుపు దేశంలోనే సరికొత్త రికార్డు: రామ్మోహన్

కూటమి గెలుపు దేశంలోనే సరికొత్త రికార్డు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని రంగాల్లో చంద్రబాబే మనకు స్ఫూర్తి అని చెప్పారు. చంద్రబాబు గొప్ప విజనరీ నాయకుడు అని కొనియాడారు. చంద్రబాబు హయాంలోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. ఓడిన చోటే గెలవాలనే కసి ఉన్న నాయకుడు లోకేష్ అని తెలిపారు. మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో గెలిచారని అన్నారు. తెలుగు ప్రజలు సాధించలేనిదంటూ ఏదీలేదన్నారు. తెలుగు ప్రజలు ఏ దేశంలోనైనా రాణిస్తారని రామ్మోహన్ చెప్పుకొచ్చారు. కూటమి గెలుపులో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని రామ్మోహన్ పేర్కొన్నారు.

# టీడీపీ నేతలకు కీలక ఆదేశాలు..

వారి జాబితా మరింత పెరిగింది. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధులు సయ్యద్ రఫీ, ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా లోకేశ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఆ పదవికి లోకేశ్ వందశాతం అర్హులేనని యువగళం పాదయాత్ర ద్వారా తనలోని నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారని టీడీపీ నేతలు అన్నారు. అయితే లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని పార్టీనేతలు చేస్తున్న ప్రచారానికి టీడీపీ హైకమాండ్ ఫుల్‌స్టాప్ పెట్టింది. ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని టీడీపీ అధికార ప్రతినిధులకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఫోన్లు వెళ్లాయి. అనవసరమైన అంశాలపై మీడియా ముందు మాట్లాడవద్దని నేతలకు హైకమాండ్ ఆదేశాలు జారీ చేసింది. ఏ అంశమైన కూటమి పక్షాల అధినేతలు కూర్చొని మాట్లాడుకుంటారని టీడీపీ హైకమాండ్ పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలంటూ కొంతమంది మాట్లాడటంపై కూడా టీడీపీ హైకమాండ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి టీడీపీ అధికార ప్రతినిధులకు సోమవారం ఫోన్లు చేసి మరీ స్పష్టం చేసింది. గత మూడు రోజుల నుంచి లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు వరుసగా విజ్ఞాపనలు చేస్తుండటంతో టీడీపీ హై కమాండ్ ఈ చర్యలకు ఉప క్రమించింది.

# ఆ జిల్లాను వణికిస్తున్న చిరుత పులులు..

రాసమల్లరాజు అనే రైతుకు చెందిన గేదెపై గ్రామ శివారు ప్రాంతంలో చిరుత దాడి చేసి చంపేసింది. చిరుతను గమనించిన కొంతమంది రైతులు పెద్దఎత్తున హాహాకారాలు చేసుకుంటూ గ్రామంలోకి పరుగులు పెట్టారు. అనంతరం విషయాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. కాగా, చిరుత సంచారం నేపథ్యంలో ముస్తఫానగర్ ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలోకి వచ్చి దాడి చేస్తుందేమోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. విషయాన్ని అటవీశాఖ అధికారులకు చేరవేశారు. కాగా, గతేడాది డిసెంబర్ 15న ఓ యువకుడిపై చిరుతపులి దాడి చేయడం తీవ్ర కలకలం సృష్టించింది. ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలో బొల్లారం నాగరాజు అనే రైతుకు చెందిన లేగదూడపై చిరుత దాడి చేసి చంపేసింది. అలాగే ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలోనూ చిరుత సంచరించింది. చిప్పల్లపల్లి శివారులో దూడపై దాడి చేసి తినేసింది. వరస ఘటనలతో జిల్లా ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఎప్పుడు ఎటు నుంచి చిరుత వచ్చి దాడి చేస్తుందేమోనని వణికిపోతున్నారు.

# అమెరికా టు ఇండియా...

ఢిల్లీ: భారత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వివాహబంధంలోకి అడుగు పెట్టాడు. ఈ నెల 16న హిమానీ మోర్‌తో నీరజ్ చోప్రా పెళ్లి జరిగింది. అయితే, ఈ వివాహ వేడుక కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య జరగడంతో బయటకు తెలియలేదు. రెండు రోజుల తర్వాత అతనే స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేశాడు. దీంతో నీరజ్ పెళ్లాడిన హిమానీ ఎవరా అని నెటిజన్లు వెతికేపనిలో పడ్డారు.అయితే, ఆమె టెన్నిస్ ప్లేయర్ అని, ఆమెది హర్యానాలోని సోనిపట్ జిల్లా పరిధిలోని లర్సోలీ అని తెలిసింది. ప్రస్తుతం ఆమె అమెరికాలో చదువుకుంటోంది. వారిద్దరూ మొదట కలుసుకుంది కూడా యూఎస్‌లోనే... అలా వారి మధ్య ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారిందని నీరజ్ బంధువు సురేంద్ర చోప్రా చెప్పారు. వారి ప్రేమకు ఇరు కుటుంబాలు అంగీకరించడంతో రెండు నెలల కింద పెళ్లి నిర్ణయం తీసుకున్నారని సురేంద్ర తెలిపారు. సిమ్లాలో జనవరి 14 నుంచి 16 వరకు వివాహ వేడుకలు జరిగాయన్నారు. ఇలా నీరజ్ చోప్రా లవ్‌స్టోరీ అమెరికా నుంచి భారత్‌కు వచ్చింది. ఇక టోక్యో ఒలింపిక్స్ 2020లో నీరజ్ చోప్రా ఏకంగా గోల్డ్ మెడల్ సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత గతేడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్ విశ్వక్రీడల్లో సిల్వర్ మెడల్ గెలిచాడు.

# హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ

ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హైదరాబాద్ నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు పలు అధికారాలను కట్టబెట్టింది. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది.

# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

మొదటి పేజి తరువాయి


తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. 2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ 'ఉడ్స్ శంషాబాద్' ప్రాజెక్టులో 153 వృక్షజాతులకు చెందిన 4.5 లక్షల చెట్లతో అతిపెద్ద 'మియావాకీ ఫారెస్టు'ను సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు. తాము పీజీఏ కొలాబరేషన్ తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధృవీకరించడమేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పీజీఏకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17 బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయని, దాదాపు 29 వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయి నగరం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేయడమేగాక దేశంలోని మరే రాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహకాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15 రోజుల్లో ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇవ్వాలని గవర్నర్ నిర్ణయం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నాలుగు రంగాలకు చెందిన వారికి పురస్కారాలు అందించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం అవార్డుకు ఎంపికైన ఎనిమిది మందితో కూడిన జాబితాను గవర్నర్ కార్యాలయం వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ పురస్కారాలను అందించనున్నారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో గత ఐదేళ్ళుగా సేవలు అందిస్తున్న వారికి ప్రతిభా పురస్కారాలను అందిస్తారు. అవార్డు కింద రూ.2 లక్షలతో పాటు జ్ఞాపికను అందిస్తారు. అవార్డుకు ఎంపికైన వారిలో దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజీ దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగరావు-పీ.బీ.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్‌ను ఎంపిక చేశారు.

## ఏపీలో ధాన్యం అమ్మకాలు..
## రైతులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు

అమరావతి: కూటమి ప్రభుత్వంలో రైతు సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జగన్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించడంతో విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు.



2024-25 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ, డబ్బుల చెల్లింపులో పకడ్బందీగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. రైతుల నుంచి 29,39,432 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగలిగామని అన్నారు. రైతుల నుంచి సేకరించిన 24 గంటలల్లోపే రూ.5,878.49 కోట్లు చెల్లింపులు చేయడంతో 5,99,952 మంది రైతుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. జగన్ ప్రభుత్వం వరి రైతులను ఎంతగా ఇబ్బందుల పాల్జేసిందో, ధాన్యం సేకరించినా డబ్బులు చెల్లించకుండా బకాయిలుపెట్టిందో అందరికీ తెలుసు అని చెప్పారు.. కూటమి ప్రభుత్వం రూ..1674 కోట్లు బకాయిలు చెల్లించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సౌభాగ్యం కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# విశాఖలో హోంమంత్రి పర్యటన..

మొదటి పేజి తరువాయి

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు హోంమంత్రి. పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించిన అనిత.. రౌడీ షీటర్ల వివరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. ఛార్జ్‌షీటు విషయంలో ఆలస్యం చేయవద్దని.. ట్రాఫిక్, పార్కింగ్‌పై దృష్టి సారించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజల కష్టం వినాలన్నారు. ఫిర్యాదుదారులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీలను వెంటనే అందజేయాలని ఆదేశించారు. ప్రజలతో మాత్రం దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. వేపగుంట నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు హోంమంత్రి. సింహాచలం ఆలయంలో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మహిళా కానిస్టేబుల్స్‌తో మాట్లాడి.. వారి యోగక్షేమాలను హోంమంత్రి అనిత అడిగి తెలుసుకున్నారు.

### పవన్ ఇంటిపై డ్రోన్ కెమెరా.. డీజీపీ ఏమన్నారంటే
### అప్పన్న సన్నిధిలో...

కాగా.. ఈరోజు ఉదయం విశాఖ సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి హోం మంత్రి



వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో హోంమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం అనితకు పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా.. స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు అప్పన్నస్వామి వారి అనుగ్రహం ఉండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ పరిస్థితి అయోమయంగా ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం బాధ్యతయుతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఏపీ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేశారని అన్నారు. గత ప్రభుత్వంలో విజయసాయిరెడ్డి స్టీల్ ప్లాంట్ పేరుతో పాదయాత్ర చేశారని.. వైసీపీ పాలనలో ప్లాంట్ కోసం ఆఖరి రోజు కూడా రాజీనామాలు చేశారని విమర్శించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన వేరు.. జగన్ ఢిల్లీ పర్యటన వేరన్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోనే పరిశ్రమలు వస్తున్నాయన్నారు. గతంలో దావోస్ పర్యటన అంటే మంత్రులు చలి అనేవారని.. ఇప్పుడు దావోస్ పర్యటనతో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. దిశ చట్టం పేరుతో బూచి చూపించారని.. ఇప్పుడు పోలీసులు కేసులు త్వరగా పరిష్కరిస్తున్నారన్నారు. ఖైదీలకు కూడా శిక్షలు త్వరగా పడుతున్నాయన్నారు. ప్రస్తుతం పోలీసులు వినూత్నంగా ఆలోచన చేస్తున్నారని.. ప్రజల దగ్గరికే పోలీసులు వెళ్ళి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ఫోకస్

మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు జరిగిన విచారణలో హాజరైన ఇంజనీర్లు, అధికారుల్లో ఎక్కుగా.. కేసీఆర్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను విచారించాలనే నిర్ణయానికి కమిషన్ వచ్చింది.

### కోల్‌కతా వైద్య విద్యార్థి హత్యాచారం: దోషికి ఏ శిక్ష విధించారంటే..?

కాగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా విచారణకు కాస్త బ్రేక్ ఇచ్చిన కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఇక మరింత వేగంగా కమిషన్ విచారణ సాగనుంది. రేపటి (మంగళవారం) నుంచి తిరిగి కమిషన్ విచారణ ప్రారంభంకానుంది. పలువురు ఫైనాన్స్ ఉద్యోగులకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ క్రమంలో రేపటి నుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ సంస్థలను కమిషన్ వరుసగా విచారించనుంది. ఈ దఫా విచారణలో వి.ప్రకాష్‌ను బహిరంగ విచారణకు కాళేశ్వరం కమిషన్ పిలువనుంది. మాజీ ఈఎన్‌సీని మరొక్కసారి బహిరంగ విచారణకు పిలిచే అవకాశం



ఉంది. ఈ సెషన్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను కమిషన్ ముగించనుంది. ఇప్పటివరకు ఫైనాన్స్ అండ్ పాలసీ, టెక్నికల్ అంశాలపై విచారణను పూర్తి చేసింది కమిషన్. నిబంధనలు పాటించకుండా నిధులు విడుదల చేసినట్లు గుర్తించింది. నిబంధనలు పాటించని అధికారులపై సెక్షన్ 70 ప్రకారం చర్యలు తీసుకావాలని సూచించింది. పనులు పూర్తి కాకుండానే బిల్లులు విడుదల చేసినట్లు కాళేశ్వరం కమిషన్ గుర్తించింది.

# లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్ రేవంత్..?

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనకు అప్పుజెప్పారు. మన రాష్ట్రం మీద ఉన్న అప్పు ఆనాడురూ. 72 వేల కోట్లు. తలసరి ఆదాయం రూ. లక్షా 14 వేలు. రూ. 369 కోట్లు రెవెన్యూ మిగులు ఉండే. మనం దిగిపోయినాడు.. తలసరి ఆదాయం రూ. 3 లక్షల 56 వేలకు తీసుకుపోయిండు కేసీఆర్. రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లతో కాంగ్రెస్‌కు అప్పుజెప్పాం. కేసీఆర్ సంపదను పెంచిండు. పాతబాకీలు కట్టుకుంటూ.. అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ.. చేసిన అప్పు మొత్తం 4 లక్షల 17 వేల కోట్లు. ఇది అప్పు కాదు పెట్టుబడి. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టిండు.. కాళేశ్వరం, పాలమూర రంగారెడ్డి, సీతారామ, దామరచర్ల విద్యుత్ కేంద్రం, మెడికల్ కాలేజీలు, రైతు వేదికలు నిర్మించి సంపదను సృష్టించిండు. కేసీఆర్ మన భవిష్యత్ కోసం పెట్టుబడి పెట్టిండు అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్నీ అమలు చేస్తామని భట్టి విక్రమార్కతో పాటు అందరూ మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. రిటైర్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తలేరు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీకి దిక్కు లేదు. ఎప్పుడైనా మనం ఆస్తులు, అప్పులు



చూడాలి. ఒక్క ఏడాదిలో రేవంత్ రెడ్డి ఒక లక్షా 40 వేల కోట్ల అప్పు చేసిండు. కేసీఆరేమో ఏడాదికి రూ. 40 వేల కోట్లు అప్పు చేసి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టిండు. కానీ రేవంత్ రెడ్డి చేసిన లక్షా 40 వేల కోట్ల అప్పుతో.. కొత్త ఇటుక పెట్టావా.. కాల్వ తవ్వినావా.. రైతుబంధు పెంచావా.. 2500 ఇచ్చావా.. తులం బంగారం ఇచ్చావా.. స్కూటీ ఇచ్చావా.. మరి ఏం పీకినవ్ వన్ ఇయర్‌లో.. మరి లక్షా 40 వేల కోట్లు ఎక్కడ పోయాయి రేవంత్ రెడ్డి..? కేసీఆర్ సాగునీరు తెచ్చిండు, మంచినీరు మంచిగా చేసిండు. రోడ్లు బాగు చేసిండు. సంక్షేమం చేసిండు. కార్మికులను కర్షకులను మంచిగా చూసుకుండు. ఒక్కటి మాత్రం రేవంత్ చేసిండు.. ఢిల్లీకి మూటలు మాత్రం జోరుగా మోసిండు.. వేల వేల కోట్లు పంపి కుర్చీని కాపాడుకుంటున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు

# పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీసుపై ఒక డ్రోన్ ఎగరడం కలకలం సృష్టించింది.

మొదటి పేజి తరువాయి

తాజాగా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీసుపై ఒక డ్రోన్ ఎగరడం కలకలం సృష్టించింది. దీంతో పవన్ కల్యాణ్ భద్రతపై చాలా రకాల అనుమానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. జనసేన కేంద్ర కార్యాలయంపై ఎగిరిన డ్రోన్ రాష్ట్ర ప్రభుత్వానిదే అని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో రెండ్రోజులుగా లోతుగా విచారణ చేపట్టిన పోలీసులు ఆ డ్రోన్ ఏపీ ఫైబర్ నెట్ సంస్థదిగా తేల్చారు. ట్రాఫిక్, పారిశుద్ధ్య కాల్వల నిర్వహణ, రహదారుల స్థితిగతులపై కూటమి ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో ఈ అధ్యయనం కొనసాగుతోంది. ఇందులో పలు రకాల సర్వేల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఆ డ్రోన్లలో ఒకటే జనసేన కార్యాలయాలపై ఎగిరినట్లు సమాచారం. కాగా, పవన్ కల్యాణ్ భద్రతపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రిలో పర్యటించిన ఆయన.. పవన్ భద్రత




అంశాన్ని సీరియస్‌గా విచారిస్తున్నట్లు తెలిపారు. పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. దీనిపై ఈ సాయంత్రానికి విచారణ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటన సమయంలో నకిలీ ఐపీఎస్ ప్రత్యక్షమవ్వడంపై మీడియా ప్రశ్నించగా.. ఈ రెండు అంశాలను వేర్వేరుగా చూస్తున్నామని తెలిపారు. పార్వతీపురం మన్యం ఘటనలో పోలీసు శాఖ వైఫల్యం లేదని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ పర్యటనలో ఎటువంటి భద్రతా లోపం లేదని.. కేవలం పర్యటన పూర్తి అయిన తర్వాతే నకిలీ పోలీసు వచ్చినట్లు గుర్తించారని వివరించారు. దీనిపై కూడా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నీళ్ల మంత్రి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట.. హరీష్ ఫైర్

మొదటి పేజి తరువాయి



నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రుల మాటలు కోటలు దాటితే.. ఆచరణ గడప దాటడంటూ ఎద్దేవా చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, రైతన్నకు కన్నీటి' గోసను తెచ్చిందంటూ మండిపడ్డారు. పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితిని కల్పించిందన్నారు. సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని మండిపడ్డారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగు నీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారన్నారు. ప్రచారం చేసుకున్నారు గానీ రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


### తెలంగాణలో జరిగేది అదే.. రాసిపెట్టుకోండి.. కామారెడ్డి ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు

" మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగు నీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహ మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందన్నారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి పంట పొలాలకు నీళ్లు అందించాలని.. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలని హరీష్ రావు ట్వీట్ చేశారు.

# జిల్లాలో ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన,ఉప రవాణా కమిషనర్ వీర్రాజు.




అనంతపురం (కదిలించే వార్త) జనవరి 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము, జనవరి 10 నుండి జనవరి 20 వరకు సంక్రాంతి రద్దీ దృష్ట్యా అధిక ధరలకు బస్ టికెట్స్ అమ్మకాలను అడ్డు కట్ట వేసేవిధంగా అనంతపురం జిల్లాలో ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ డ్రైవ్ లో మొత్తం 90 బస్సులపై కేసులు పెట్టి రూ. 19, 27,500 అపరాధ రుసుము కలెక్ట్ చేయడం జరిగింది. ఇందులో మూడు బస్సులపై అధిక ధరల వసూలు చేసినందుకు, ఐదు బస్సులపై రోడ్ టాక్స్ లేకుండా ప్రయాణం చేసినందుకు, 82 బస్సులపై సరుకు రవాణా, అధిక వేగము, రిఫ్లెక్టర్ లేకపోవడం మొదలగు ఇతర అఫెన్సులతో కేసులు నమోదు చేయడమైనది అని ఉప రవాణా కమిషనర్ వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# ఉప్పరపల్లి వద్ద చీని పంటను, గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం వ్యవస్థ పరిశీలన.

-క్షేత్రస్థాయిలో చీని పంటను, గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.తో కలిసి పరిశీలించిన ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్).



అనంతపురం,(కదిలించే వార్త) జనవరి 20: అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.తో కలిసి ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) పర్యటించారు. సోమవారం సాయంత్రం ఉప్పరపల్లి గ్రామంవద్ద ఎస్సీ కులానికి కాశయ్య, బాబయ్య అనే రైతులకు చెందిన చీని పంటను ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం వ్యవస్థను వారు పరిశీలించారు. అనంతపురం రూరల్ లోని ఉప్పరపల్లి గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కులానికి చెందిన రైతులు కాశప్ప, బాబయ్యలకు చెందిన పొలంలో ఏపీఎంఐపీ కింద భవిష్య డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ద్వారా ప్రభుత్వం అందించిందని, మాకున్న 1.44 హెక్టార్ల భూమిలో మూడో సంవత్సరం చీని తోటలో అంతర్ పంటగా మెంతి ఆకుకూరను పండించడం జరుగుతున్నదని, తద్వారా అధిక దిగుబడితో, అధిక లాభాలు పొంది మా ఆర్థిక పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందని రైతులు ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ లు డ్రిప్పు వినియోగించే పద్ధతిని రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఇచ్చిన పథకాలు సరిపోయాయా, ఇంకా ఏదైనా సహాయం కావాలా అని కమిషన్ రైతులను అడిగారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు సేవా కేంద్రంల వ్యవస్థలో చేపడుతున్న పనులను గురించి ఏకసభ్య కమిషన్ ఆరా తీశారు. ఈ వ్యవస్థలో ఈ పంట బుకింగ్, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర పనులు చేపట్టుతున్నామని ఎస్ హెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# పీఎం ఇంటర్న్‌షిప్ పథకమును శ్రీ సత్య సాయి జిల్లా లోని యువతీ, యువకులు సద్వినియోగ పరచుకువాలి

పీఎం ఇంటర్న్షిప్ పథకము యొక్క పోస్టర్ ని రిలీజ్ చేసిన జాయింట్ కలెక్టర్ శ్రీ. అభిషేక్ కుమార్.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 20: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం (పీఎం ఇంటర్న్‌షిప్ ) ద్వారా నిరుద్యోగ యువతకు ఉత్తమమైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువస్తోంది, ఈ పథకం ద్వారా యువతకు ప్రతిష్ఠాత్మక కంపెనీల్లో పని అనుభవం, నైపుణ్యాభివృద్ధి, మరియు ఆర్థిక సహాయం లభిస్తుంది.

### పథకం ముఖ్యాంశాలు:

ఇంటర్న్షిప్ చేయడానికి టాప్ 500 కంపెనీలతో ఒప్పందం. 6- 12 నెలల ఇంటర్న్షిప్ (కనీసం 6 నెలలు ప్రాక్టికల్ పని). ఇంటర్న్షిప్ లో ఎంపిక అయిన వారికి ఒనటైం గ్రాంట్ రూ.6,000/-, ప్రతి నెలా రూ.5,000/- కేంద్ర ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుంది. పరిశ్రమ నిధుల ద్వారా ఆర్థిక సహాయం మొత్తం 5000/-. బీమా పరిరక్షణ: (ప్రధానమంత్రి జీవిత బీమా యోజన) మరియు (ప్రధానమంత్రి ప్రమాద బీమా యోజన). వంటి బెనిఫిట్స్ కల్పించటం జరిగింది.

### అర్హతలు:

1. వయస్సు: 21నుంచి 24 సంవత్సరాలు.
2. పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, ఐటీఐ, పాలిటెక్నిక్ మరియు వంటి డిగ్రీలు పూర్తి చేసినవారు మరియు చివరి సెమిస్టర్ చదువుతున్నవారు.

### దరఖాస్తు ప్రక్రియ:

ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం లింక్: సంప్రదించండి: మరిన్ని వివరాలకు ?? చైతన్య : 9398643930 నెంబర్ ను సంప్రదించండి. హరికృష్ణజి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి

# కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (పీఎంటి ,పి ఈ టి) పరీక్షలకు వివిధ కారణాలతో గైర్హాజరైన మరియు అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజైన మంగళవారం అవకాశం.

-జిల్లా ఎస్పీ,పి.జగదీష్.






అనంతపురం (కదిలించే వార్త) జనవరి 20: జిల్లాలో గత నెల 30 వ తేదీ నుండీ జరుగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (పీఎంటి, పి ఈ టి )పరీక్షలకు వివిధ కారణాలతో గైర్హాజరైన అభ్యర్థులకు మరియు హాజరయ్యి ఎత్తు, ఛాతి కొలతలు, తదితర అంశాలలో అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజైన మంగళవారం అవకాశం కల్పిస్తున్నామని,జిల్లా ఎస్పీ పి.జగదీష్,తెలియజేశారు. ఈనెల 21 వ తేదీ ఆఖరు రోజు అని... ఇప్పటి వరకు గైర్హాజరైన మరియు అప్పీలు చేసుకున్న అభ్యర్థులు తప్పకుండా మంగళవారం రావాలని లిఎస్పీ సూచించారు.

### యథావిధిగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( పీఎంటి, పి ఈ టి )



జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( పీఎంటి , పి ఈ టి) సోమవారం యథావిధిగా కొనసాగాయి. లిజిల్లా ఎస్పీ,పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో పారదర్శకంగా కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ (ఏపీ ఎస్ ఎల్ ఆర్ బి ) నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుఢ్య పరీక్షల నిర్వహించారు. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో వేకువజామునే హాజరయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి కొలతలు ఆతర్వాత 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.



# తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి

త్వరలో అన్ని చెరువులకు నీటిని నింపుతాం.

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్ ను నిర్వహించిన మంత్రి సవిత .

ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలి.. అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశాలు ..




,సోమందేపల్లి (కదిలించే వార్త) జనవరి 20 తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమందేపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలురకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగలు , పొలం పిలుస్తోంది అంటూ అధికారులు ప్రజల వద్దకే పరిపాలన చేస్తున్నారు ఒకపక్క సంక్షేమంతో పాటు, అభివృద్ధి పనులు పోలవరం అమరావతి పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లు తో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్లు పెంచాం అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసాం త్వరలోనే తల్లికి వందనం ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులుతో పాటు ,కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ పిల్లను మంజూరు చేస్తామని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నీటితో నింపుతామని తెలియజేసిన మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో ఆర్డిఓఆనందరావు, డీస్పీ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## హిందీ ప్రచారసభ హైదరాబాద్ క్యాలండర్

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఆవిష్కరణ

హాజరైన హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, అధ్యక్షుడు ప్రొ? చంద్రదేవ్ తో కూడిన ప్రతినిధుల బృందం





హైదరాబాద్, (కదిలించే వార్త) జనవరి 20 హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలండర్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ తో కూడిన ప్రతినిధుల బృందం గవర్నర్ కు శాలువా, మాల, పుష్పగుచ్ఛంతో సత్కరిస్తూ జ్ఞాపికను అందించారు. హిందీ' ప్రచారసభ ప్రతినిధుల బృందం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మాట్లాడుతూ హిందీ ప్రచారసభ హైదరాబాద్ 1935వ సంవత్సరంలో హైదరాబాద్ లో స్థాపించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలలో





హిందీ ప్రచార సభ పరీక్షల ద్వార లక్షల మంది విద్యార్థులకు, ప్రజలకు హిందీ భాషను నేర్పించడం జరిగిందని, వేల మంది అభ్యర్థులను ప్రభుత్వ, ప్రైవేటు హిందీ టీచర్లుగా, అధ్యాపకులుగా తీర్చిదిద్దడం జరిగిందని, హిందీ భాషాభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహించి హిందీ భాషాభివృద్ధినకు కృషి చేయడం జరిగిందని తెలియజేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వారా నిర్వహిస్తూ దేశ అధికార భాష హిందీ భాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నందుకు అనేక హిందీ కోర్సులను నిర్వహిస్తూ హిందీ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్న హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్, జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, న్యాయ సలహాదారులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది జె. వెంకటరామ్ నరసింహా రెడ్డి, పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, సాహిత్య సంచాలకులు ఆర్. బిచ్చయ్య, కన్వీనర్ శృతికాంత్ భారతి, ఆఫీసు సెక్రటరీ వెంకటేశ్, రిజిస్టార్ నామ్ దేవ్, శివలింగం తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు కె.రామచందర్, సెక్రటరీ ఏ.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

## బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా చొరవ చూపాలని కమిషనర్ కి వినతి పత్రం అందించిన జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ శిరిశాల రాంబాబు



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 20: కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) ని బేడ బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వినతిపత్రం అందచేశారు. మా కులస్థులకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు.కమిషన్ రాజీవ్ రంజన్, సానుకూలంగా స్పందించి బేడ బుడగ జంగాల సమస్యల పైన స్పందిస్తూ మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు తాడకొండ కొండల్ శిరిశాల అంజి,శిరిశాల మల్లీ బలగోల్ల కుల్లాయప్ప, తాడికొండ పెద్ద ఎల్లయ్య విభూది సుంకన్న తాడికొండ జమ్మన్న సిరవాటి కుల్లాయప్ప విభూది పుల్లయ్య ఇప్పి గుల్బర్గా కొండపల్లి గిడ్డయ్య విభూది కుల్లాయప్ప, నాగేంద్ర చిన్న మారన్న రాసుట్టి కుల్లయప్ప మోతి దస్తగిరి తాటికొండ కుల్లాయప్ప శిరిశాల రమేష్ రుద్రాక్షల అంజి,మోతి ఎర్రస్వామి నారాయణస్వామి మాధవ.శిరిశాల పవన్ సిరిగిరి సూరి సిరిగిరి జమ్మయ్య సుధాకర్ మోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి...

నివాళులర్పించిన, ఉమామహేశ్వర నాయుడు.



అనంతపురం(కదిలించే వార్త) జనవరి 20 అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రూరల్ మండలం మానిరేవు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వన్నూరమ్మ ఆరోగ్య కారణాలు వల్ల మృతిచెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ సర్పంచ్ గా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం జడ్పిటిసి బొమ్మన్న, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి తలారి సత్యప్ప, ముద్దినేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్ర నాయక్, నాయకులు పాల్గొన్నారు..

## యూపీలో కుంభమేళాతో ఎన్ని లక్షల మందికి తాత్కాలిక ఉపాధి దొరికిందో తెలుసా?

వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా లెక్కలు

పర్యాటక, ఆతిథ్య రంగంలో 4.5 లక్ష మందికి ఉపాధి!

రవాణా రంగంలో 3 లక్షల మందికి ఉపాధి!




యూపీలో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాతో దాదాపు 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తోందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ అంచనా వేసింది. వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆ సంస్థ సీఈవో సచిన్ అలగ్ లెక్కలు వేశారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26న ముగుస్తుంది. 45 రోజుల పాటు జరగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమానికి 40 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా. ఈ కార్యక్రమంతో యూపీలో ఆర్థికవృద్ధి, తాత్కాలిక ఉపాధి కల్పన జరుగుతుందని సచిన్ అలగ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభావం పలు రంగాలపై కనిపిస్తోందన్నారు. ఒక్క పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించవచ్చని వ్యాఖ్యానించారు. హోటల్ స్టాఫ్, టూర్ గైడ్, పోర్టర్లు, ట్రావెల్ కన్సల్టెంట్లు, ఈవెంట్ కోఆర్డినేటర్లుగా పలువురికి పని దొరుకుతుందని పేర్కొన్నారు. రవాణా రంగంలో డ్రైవర్లు, సప్లై చైన్, చైన్ మేనేజర్లు, ఇతర సేవలు అందించేందుకు 3 లక్షల మంది అవసరం ఉండవచ్చన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు దక్కుతాయన్నారు. దర్శన్ యాప్స్, రియల్ టైమ్ ఈవెంట్ అప్‌డేట్ ప్లాట్‌ఫామ్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో సేవలు అందించడానికి దాదాపు 2 లక్షల మంది అవసరం ఉండటంతో ఐటీ రంగ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతుందన్నారు.

KADILINCHE VAARTHA Telugu daily
వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మన కాలపు హరిశ్చంద్రుడు

1987 ఫిబ్రవరి మాసం. పొద్దు గూకే వేళ అప్పుడే చలి ముసురుకుంటూ వుంది. తెనాలి సత్యనారాయణ టాకీస్ రోడ్‌లో వుండే బాబు రికార్డింగ్ షాపు వచ్చిపోయే కస్టమర్లతో సందడిగా వుంది. పూటుగా మందు తాగిన ఇద్దరు ఆగంతకులు రికార్డింగ్ షాపు యజమాని ఉమామహేశ్వరరావు గారి ఎదురుగా నిల్చున్నారు. వారిలో సన్నగా బక్క పల్చగా వున్న వ్యక్తి 'ఏమండీ, మీ దగ్గర ఏమేమి క్యాసెట్లు దొరుకుతాయి?' అని అడిగాడు. వాళ్ల వాలకం చూసిన యజమాని 'అసలు నీకేం కావాలో ముందు చెప్పవయ్యా?' అన్నారు నిరాసక్తంగా. 'హరిశ్చంద్ర పద్యాలు డి.వి., బండారువి కాక, ఇంకెవరివైనా దొరుకుతాయా?' అడిగాడా వ్యక్తి. తలవంచుకొని ఏదో పని చేసుకుంటున్న ఉమా గారు, 'ఆ వున్నాయయ్యా! కెవి రెడ్డి, అరిగెల జేమ్సు, ఈ నడుమ కొత్తగా పాడుతున్న బండారు గారి కుమారుడు రవి కుమార్‌వి ఇవ్వమంటారా,' అన్నాడు కొంచెం ఆసక్తిగా. మళ్ళీ తనే 'ఈమధ్య చక్కగా పాడుతు న్నాడని పేరొచ్చిన చీమకుర్తి నాగేశ్వరరావు క్యాసెట్ చేయాల నుకున్నాము. ఆయన మాకు దొరకలేదయ్యా' అన్నారు కించిత్ బాధ పడుతూ. ఆయన మాటలు వింటున్న ఆగంతకుడు కిలకిలా నవ్వుతూ, 'సార్! నేనేనండీ ఆ చీమకుర్తిని' అన్నాడు. ఆ షాపు యజమాని సంతోషానికి అవధులు లేకపోయాయి. తెనాలి లోనే వుంటూన్న హార్మోనిస్ట్ అంకయ్య గారిని అప్పటి కప్పుడే పిలిపించి, హరిశ్చంద్ర పాత్ర వారణాసి, కాటిసీను పద్యాలు ఏకపాత్రగా, ఏకధాటిగా చీమకుర్తి చేత పాడించి రికార్డు చేశారు ఉమామహేశ్వరరావు గారు. ఆ రోజు అర్ధరాత్రి వరకూ వారణాసి, కాటి సీను లోని జాషువా పద్యాలు కొత్త రాగాలతో అద్భుతంగా పాడాడు చీమకుర్తి. 'ఇదంతా నిన్న మొన్ననే జరిగినట్లుందండీ. మళ్లీ పుడతాడా అటువంటి మహా నట గాయక చక్రవర్తి!' కళ్ళు చెమర్చుతుండగా ఈ అపురూప జ్ఞాపకాన్ని నెమరు వేసుకున్నారు బాబు రికార్డింగ్ యజమాని ఉమామహేశ్వరరావు గారు. చీమకుర్తి తన జీవితంలో మొదటి సారి ఇచ్చిన రికార్డింగ్ అది. తన స్వంత బాణీలో పద్యాలు పాడి 'ఎవరీ చీమకుర్తి' అని అందరూ ఉలికిపడే విధంగా తెలుగు పద్య నాటక ప్రపంచాన్ని సంభ్రమానికి గురి చేసిన వాడు. ఇప్పుడా క్యాసెట్‌ని ఎవరెవరో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మిలియన్స్ వ్యూస్‌గా వైరలయ్యి డబ్బులు సంపాయించి పెడుతోంది వాళ్ళకు. కానీ అంత ప్రయాసపడి ఆ క్యాసెట్‌ను రికార్డింగ్ చేసినవారికి గానీ, తన మధుర గాత్రంతో శ్రోతలను ఉర్రూతలూగించిన చీమకుర్తి సంబంధీకులకు గానీ ఏ ప్రయోజనం లేకపోయింది. 'వెంట వచ్చునది అదే యశస్సు, సత్యము' అని ఆయనే పాడినట్లు, కీర్తి మాత్రమే మిగిలుంది. అది 2002వ సంవత్సరం. ఏప్రిల్ నెల ఎండలు మండిపోతున్నాయి. కడప పాత బస్టాండ్‌లో పోస్టర్లు వేశారు పెద్ద చెప్పలిలో ఎల్లమ్మ తిరునాళ్ల సందర్భంగా హరిశ్చంద్ర నాటకం వేస్తున్నారని, 'వారణాసి' హరిశ్చంద్రుడుగా చీమకుర్తి నాగేశ్వరరావు వస్తున్నాడని. ఆ కరువు సీమలో చుట్టుపక్కల వందల గ్రామాల నుంచీ వేలమంది ప్రజలు చెప్పలి ఎల్లమ్మ తల్లి తిరునాళ్లకు హాజరవుతారు. ఎంతో భక్తితో ఎల్లమ్మ తల్లిని సేవించుకుని, ఆ రాత్రి ప్రదర్శించే నాటకాన్ని చూసి, తెల్లవారి గ్రామాలకు తరలిపోతారు. ఆరోజు 'సత్యహరిశ్చంద్ర నాటకం'లో ఆంధ్ర దేశంలో పేరు గాంచిన ఉద్దండులైన నటీనటులు%-% గుమ్మడి విమల కుమారి, బద్వేలు శ్రీహరిరావు, విజయరాజు, వై. గోపాలరావు, రామచంద్ర నాయుడు మొదలైన ఎందరో పెద్దలు ఉన్నారు. నేను కడపలో నా పనులు ముగించుకుని రాత్రి సమయానికి చెప్పలమ్మ తిరునాళ్లు జరిగే చోటుకు చేరుకున్నాను. అక్కడ మేకప్ రూంలో చూస్తే చీమకుర్తి కనిపించలేదు. విచారిస్తే, 'ఎక్కడో తాగి పడిపోయి వుంటాడు, చూడు పో' అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు అక్కడున్న వాళ్ళు. అప్పటికి నాటకం మొదలై 'వేట సీను' హరిశ్చంద్రుడుగా గుమ్మడి విమల కుమారి అద్భుతంగా పాడి దిగినారు. 'అడవి సీను' హరిశ్చంద్ర పాత్రధారి బద్వేలు శ్రీహరి రావు వేదిక ఎక్కినారు. కానీ 'వారణాసి' హరిశ్చంద్రుడి జాడే లేదు. తరువాత వారణాసి సీను కాబట్టి ఇప్పుడాయన మేకప్పు వేసుకుంటూ వుండాలి. సరే ఎక్కడైనా పడుకుండిపోయాడే మోనని, ఆయన్ని వెతుకుతూ వేదిక చుట్టూ తిరు గుతూ వున్నా. అక్కడ ఒక చోట 'అబ్బ చీమలు! దానికి తోడు ఉబ్బగా ఉంది. అట్లా విసురు వెంకమ్మా!' అంటున్న గొంతు వినపడింది. అక్కడ, పుట్ట పక్కనే నేలపై తువ్వాలు పరుచు కుని, చీమకుర్తి పడుకుని వున్నాడు. 'అన్నా! ఇక్కడున్నావా? అడవి సీను అయిపోవచ్చింది!' అన్నాను. 'అయ్యా వచ్చావా? ఆ కాంట్రాక్టర్ రెడ్డి కనపడలేదా? కనీసం అన్నం కూడా పెట్టించలేదయ్యా!' అన్నాడు ఎంతో బాధగా. ఆయనని వెంటపెట్టుకొని పోయి అన్నదానం దగ్గర భోజనం పెట్టించి, మేకప్ రూమ్ దగ్గరకి వచ్చాము. అడవి సీను అయి పోయింది.

# ట్రంప్ ప్రమాణ స్వీకారం ముందు లాభాల్లో స్టాక్ మార్కెట్లు..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు ఈరోజు (జనవరి 20న) లాభాల దిశగా దూసుకెళ్తున్నాయి. మిశ్రమ ప్రపంచ సంకేతాల మధ్య కూడా స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ 50 సోమవారం బలంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఉదయం 10.35 గంటలకు బీఎస్ఈ సెన్సెక్స్ 266.20 పాయింట్లు పెరిగి 76,886.53 స్థాయిలో ఉండగా, నిఫ్టీ50 ఇండెక్స్ 61 పాయింట్ల లాభంతో 23,264.40 స్థాయిలో ఉంది. ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 503 పాయింట్లు ఎగబాకి 49,033 పరిధిలో ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ మాత్రం 10 పాయింట్లు నష్టపోయింది.

### టాప్ 5 స్టాక్స్..

ఈ క్రమంలో ప్రస్తుతం కోటక్ మహీంద్రా, విప్రో, బజాజ్ ఫైనాన్స్, కంపెనీల స్టాక్స్ టాప్ 5లో ఉండగా, లైఫ్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ట్రెంట్, లైఫ్, యాక్సిస్ బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే వేల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. మోతీలాల్ ఓస్వాల్ సోషల్ మీడియా వాదనలను తోసిపుచ్చిన తర్వాత కళ్యాణ్ జ్యువెలర్స్ స్టాక్ 9% పెరిగింది. మినహాయింపు బజ్‌పై వోడాఫోన్ ఐడియా స్టాక్స్ ర్యాలీని విస్తరించాయి. లక్ష్మీ డెంటల్ లిస్టింగ్ షేర్లు మంచి అరంగేట్రం చేశాయి. ప్రీమియంతో జాబితా చేయబడ్డాయి.

### అందరి ఫోకస్..

అమెరికా అధ్యక్షుడిగా నేడు ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్న వేళ అందరి దృష్టి కూడా దీనిపైనే ఉంది. ఆయన చేయనున్న ప్రసంగంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారని అనేక మంది ఆసక్తితో చూస్తున్నారు. ఈ ప్రభావం స్టాక్ మార్కెట్లపై కూడా పడనుంది. మార్కెట్ ప్రారంభమైన తర్వాత 30-స్టాక్‌ల సెన్సెక్స్‌లోని 17 స్టాక్‌లు గ్రీన్‌లో ట్రేడవుతున్నాయి. నిఫ్టీ 50లోని 18 స్టాక్‌లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ కూడా 8.22% లాభంతో ముందంజలో ఉంది. దీని తరువాత, విప్రో, రిలయన్స్ ఇండస్ట్రీస్ పెరిగిన స్టాక్‌లలో ఉన్నాయి. క్షీణించిన స్టాక్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్ 4.10% పడిపోయింది. టాటా మోటార్స్, కూడా నష్టపోయాయి.

### ఇక రంగాల విషయానికి వస్తే

రంగాల విషయానికొస్తే ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ 1.52% పెరుగుదలతో అత్యధికంగా లాభపడింది. దీని తరువాత మీడియా ఇండెక్స్ 0.98%, నిఫ్టీ బ్యాంక్ 0.57% పెరిగాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ కూడా 0.66% పెరిగింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ సూచీలు కూడా లాభాలను నమోదు చేశాయి. అదే సమయంలో ఆటో ఇండెక్స్ 0.65% క్షీణతతో అత్యధికంగా నష్టపోయింది. దీని తరువాత మెటల్ ఇండెక్స్ 0.44%, ఫార్మా 0.13%, హెల్త్‌కేర్ 0.25%, ఆయిల్ ఇండెక్స్ 0.09% తగ్గాయి. విస్తృత మార్కెట్లలో, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 0.07% పెరగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 0.02% స్వల్పంగా తగ్గింది.

# ఏపీలో స్కిల్, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు



అమరావతి: ఏపీలో స్కిల్, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని అన్నారు. ఫైల్స్ పట్టుకుని గతంలో న్యూయార్క్ వీధుల్లో చంద్రబాబు తిరిగారని గుర్తుచేశారు. ఆలోచనల్లో చంద్రబాబుతో పోటీపడలేక పోతున్నా మన్నారు. జైల్లో పెట్టినప్పుడూ చంద్రబాబు అధైర్య పడలేదన్నారు. జైల్లో కలవడానికి వెళ్తే తమకు ధైర్యం చెప్పేవారని అన్నారు. యూరప్‌లో అనేకమంది తెలుగువారు వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. తెలుగువారు ఎక్కడున్నా గొప్పగా ఉండాలని చంద్రబాబు కోరిక అని చెప్పారు. అన్నిరంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష అని చెప్పారు. జ్యూరిచ్‌లో మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్‌బుక్ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. రెడ్‌బుక్ తనపని తాను చేసుకుపోతుందని లోకేష్ తేల్చిచెప్పారు. జ్యూరిచ్‌లో గల హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బృందం ఇవాళ(సోమవారం) భేటీ అయింది. స్విట్జర్లాండ్‌లో ఫార్మా పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగి ఉందని అన్నారు. ఏపీ ఫార్మా రంగంలో పెట్టుబడులకు సహకరించాలని రాయబారి మృదుల్ కుమార్‌ను చంద్రబాబు బృందం కోరారు. నోవార్టిస్, ఆల్కాన్ సహా దిగ్గజ ఔషధ కంపెనీల యూనిట్లు ఏపీలో ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని లోకేష్ కోరారు. ఏపీలో విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుకూలమని మంత్రి లోకేష్ అన్నారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీలు ప్రకటించామని గుర్తుచేశారు. మ్యానుఫ్యాక్చరింగ్, టెక్స్ టైల్స్, మిషనరీ, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందజేస్తామని లోకేష్ తెలిపారు. ఏపీలో స్కిల్, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ చెప్పారు. ఏపీ-స్విస్ వర్సిటీల పరస్పర సహకారం కోరుతున్నామని లోకేష్ తెలిపారు. భారత్‌లో 350కు పైగా స్విస్ కంపెనీలు ఉన్నాయని మృదుల్ కుమార్ అన్నారు. భారత్‌లో స్విస్ కంపెనీల ద్వారా 1.3 లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. భారత్‌కు చెందిన టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, మహీంద్రా వంటి సంస్థలు స్విస్‌లోనూ తమ యూనిట్లు ఏర్పాటు చేశాయని మృదుల్ కుమార్ తెలిపారు. ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, , మెకానికల్ సహా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు. ఏపీలో ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని లోకేష్ చెప్పుకొచ్చారు. ఏపీలో ఇన్వెస్టర్స్‌తో కలిసి ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీలు తీసుకువచ్చామని అన్నారు. టెక్స్ టైల్స్, మిషనరీ, హార్డ్ వేర్ , ఎలక్ట్రానిక్స్.. ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమల్లో..విదేశీ పెట్టుబడులకు ఆకర్షణీయ ప్రోత్సాహకాలు అందజేస్తామని లోకేష్ తెలిపారు. ఏపీ-స్విస్ వర్సిటీల పరస్పర సహకారం కోరుతున్నామని లోకేష్ అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఏపీలో పారిశ్రామిక ప్రోత్సాహకాలు ప్రకటించామని చెప్పారు. అనుమతులన్నీ 15 రోజుల్లో ఇచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఏపీలో తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉందని స్పష్టం చేశారు. ఏపీలో విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులు ఉన్నాయని లోకేష్ చెప్పుకొచ్చారు. త్వరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.


# తీరంలో సందడి చేద్దాం

### పర్యాటకుల రైడింగ్ కోసం ఏర్పాటు చేసిన కార్లు, బైక్‌లు, మోడల్ బైక్

### వారాంతపు రోజుల్లో పర్యాటకుల తాకిడి

### సరిపడా వసతులు కరువే

### ప్రభుత్వం దృష్టి సారిస్తే పర్యాటకాభివృద్ధికి అవకాశం



చీరాల, : జిల్లాలోని సముద్ర తీరం ప్రాంతంలో సింహభాగం చీరాల నియోజకవర్గంలో ఉంది. చీరాల మండలం వాడరేవు నుంచి వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్యపాలెం వరకు తీరంలో సందడి చేసేందుకు పర్యాటకులు పోటెత్తుతారు. ప్రధానంగా వారాంతపు రోజులైన శని, ఆది వారాల్లో తీరంలో సందడి చేద్దాం చలోచలో అంటూ వచ్చే పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆ పరిధిలో ఉన్న అన్ని రిసార్టులు, హొటల్స్ కిక్కిరుస్తాయి. ఇక విడిగా వచ్చే పర్యాకుల సంఖ్య గణనీయంగా ఉంటుంది. ఇవి సానుకూల అంశాలు. అయితే సాధారణ పర్యాటకులకు తగిన వసతులు కల్పించడంలో ఆయా గ్రామ పంచాయతీలు విఫలమవుతున్నాయనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### కార్, బైక్ రైడింగ్ క్రేజీ

తీరంలో పలు ప్రాంతాల్లో సముద్రపు ఒడ్డున తీరంలో నడిచే కార్లు, బైక్‌ల రైడింగ్‌కు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో వాడరేవు, రామాపురం, కఠారివారిపాలెం పరిధిలో సుమారు 20 కార్లు, బైక్‌లు ఉన్నాయి. వాటిపై తీరంలో రైడ్ చేసేందుకు ఆసక్తి చూపే వారి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.100 వసూలు చేస్తారు. కారు మోడల్ అయితే ఒకరు ఉంటే రూ.100, ఇద్దరు ఉంటే రూ.200 తీసుకుంటున్నారు.

### ఒంటెలపై సవారీ

తీరానికి వచ్చే పర్యాలకుల్లో పలువురు ఒంటెలపై రైడింగ్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. చిన్నపిల్లలు కూడా అందుకు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో దూరాన్ని బట్టి ఒంటె యజమానులు రుసుము వసూలు చేస్తారు.

### కనీస వసతులు కరవు

తీరప్రాంతంకు వచ్చే పర్యాటకుల్లో రిసార్ట్స్, హొటల్స్‌కు వచ్చే వారికి వసతులు ఉంటున్నాయి. అయితే విడిగా వచ్చే పర్యాటకులకు కనీసం మంచినీరు కూడా అందుబాటులో లేదు. అలానే దుస్తులను మార్చుకునేందుకు వనరులు లేవు. దీంతో సముద్ర స్నానం చేసిన వారు ఇబ్బంది పడుతున్నారు. ఈట్ ఫుడ్ పేరుతో విక్రయదారులకు అవకాశం కల్పిస్తే సత్ఫలితాలు వస్తాయని పర్యాటకులు భావిస్తున్నారు. అలా చేస్తే రిసార్ట్ ఆదాయం తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ వైపు యంత్రాంగం దృష్టి సారించటం లేదని పర్యాటకులు అభిప్రాయా పడుతున్నారు.

### మూలనపడ్డ ప్రభుత్వ అతిథి గృహం

వాడరేవులో రూ.17లక్షల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ అతిథి గృహం మూలనపడ్డది. అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఆ అతిథి గృహం ఎందుకు కట్టారో, ఎందుకు పాడుబెట్టారో ప్రజాప్రతినిధులు, అధికారులే చెప్పాలి. ప్రభుత్వ పరంగా వివిధ ప్రాంతాల్లో హరిత రిసార్ట్స్ పేరుతో నిర్మిస్తున్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వ రిసార్ట్స్ నిర్మిస్తే ఆదాయం వస్తుంది. పర్యాటకులకు కూడా ఎంతో బాగుటుందని పర్యాటకులు భావిస్తున్నారు.

### ఉపాధి పొందుతున్నాం.. సబ్సిడీ ఇస్తే బాగుంటుంది

మేము పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని ఇస్తున్నాం. బైక్ మోడల్ అయితే రూ.2.50లక్షలకు వాహనం వస్తుంది. కార్ మోడల్ అయితే రూ.2.75లక్షలు అవుతుంది. రైడింగ్‌కు వచ్చే వారి నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.100 చొప్పున వసూలు చేస్తాం. బైక్ మోడల్ అయితే ఒకరు, కార్ మోడల్ అయితే ఇద్దరు వెళ్లొచ్చు. అవగాహన లేకపోతే వారితో మేము వెళతాం. రోజుకు ఐదారు వందల రూపాయాలు మిగిలుతున్నాయి. అదివారం, విడి రోజుల్లో అంత ఆదరణ ఉండదు. మాకు సబ్సిడీతో రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలిని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

**- సాయిబాబా, బైక్ రైడర్, రామాపురం, వేటపాలెం మండలం**

### అభివృద్ధి చేస్తే చీరాలకు ప్రత్యేక స్థానం

మా సొంతూరు చీరాల. నేను ఉండేది రాజమండ్రి. అక్కడ చదువుకుంటున్నాను. సెలవులకు వచ్చాను. ఆటవిడుపుగా తీరంలో సందడి చేసేందుకు కుటుంబ సభ్యులం వచ్చాం. మేం చూసిన వాటిల్లో కాకినాడ ఉప్పాడ బీచ్‌కు, కేరళలోని కొట్టాయం, వర్కలీ బీచ్‌లు అద్భుతంగా ఉన్నాయి. చీరాల తీరానికి ఎన్నో సహజసిద్ధమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ బోటింగ్, పారాగ్లైడింగ్‌తో పాటు ఈట్ ఫుట్ సెంటర్లు, షాపింగ్ దుకాణాలకు అవకాశాలు కల్పించి, నిర్వహిస్తే పర్యాటకుల సంఖ్య ఇంకా పెరుగుతుంది. ఆదిశగా అభివృద్ధి చేస్తే చీరాలకు ప్రత్యేక స్థానం లభిస్తుంది.

**- హిమ శ్రీదుర్గ, పర్యాకురాలు, రాజమండ్రి**

### మంచి అనుభూతి.. మరింత అభివృద్ధి చేయొచ్చు

నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. బీచ్ అందాలు, వాతావరణం బాగుంది. కార్ రైడింగ్ మంచి అనుభూతిని ఇచ్చింది. ఇక్కడ చిలక జోస్యం చెప్పించుకుని మంచి అనుభూతి పొందాం. అయితే పర్యాటకులకు సౌలభ్యం, ఆనందం కోసం ఇక్కడ మరింత వనరులు సమకూర్చేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి. అలా తీర్చిదిద్దితే ఇంకా బాగుంటుంది.

## చుట్టు తెగిపడిన తలలు, మొండాలు..
# ఆసక్తి రేకెత్తిస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్ భైరవం టీజర్



బెల్లంకొండ శ్రీనివాస్ నారా రోహిత్ మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే విడుదల చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ విడుదల చేశారు మేకర్స్. భైరవం టీజర్‌ను విడుదల చేశారు. రాత్రి నాకొక కల వచ్చింది. చుట్టు తెగిపడిన తలలు, మొండాలు.. అంటూ సాగే సంభాషణలతో మొదలైంది టీజర్. దూరంగా మృత్యువు తెలియని జయించిన కృష్ణుడిలా శంఖం పూరించుకుని వెళ్లిపోతున్న శ్రీను.. ఈ ఊరిని కాపాడటానికి వారాహి అమ్మవారు.. ఆ అమ్మగుడిని కాపాడటానికి నానమ్మ ఉండగా నాకేమవుతుందమ్మా అంటున్నాడు నారా రోహిత్. అమ్మవారి గుడిని కాపాడే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో హింట్ ఇస్తున్నాడు డైరెక్టర్. ఇక శ్రీనుగాడి కోసం నా ప్రాణాలిస్తా.. వాడి జోలికెవడైనా వస్తే కొడకా ప్రాణాలు తీస్తానంటున్నా మనోజ్. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ

## కొత్త తేదీన వస్తున్న
# విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో నటిస్తోన్న వీడీ12 ఈ చిత్రంలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ ముందుగా మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. అయితే తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. విడుదలకు మరింత సమయం దొరకడంతో.. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న సినిమా ప్రమోషన్స్ కోసం ఈ టైంను వినియోగించుకోవాలని కోరుతున్నారు మూవీ లవర్స్, అభిమానులు. రెండు భాగాలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళం సినిమాటోగ్రాఫర్ గిరీష్ గంగాధరన్ పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. విజయ్ దేవరకొండ మరోవైపు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో 14 మూవీ కూడా చేస్తున్నాడు. 59 ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ సినిమా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.

# మరో భాషలో నాగచైతన్య-సాయిపల్లవి తండేల్..



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య –సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్ లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో


# మీనాక్షి చౌదరి క్రష్ ఎవరో తెలుసా..



'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఏదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. " ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్." అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. " నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం" అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.

# 'అఖండ 2'లో అలనాటి స్టార్ హీరోయిన్..



నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అఖండ 2: తాండవం' . ప్రస్తుతం ప్రపంచంలోనే పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహా కుంభమేళాలో మూవీ చిత్రీకరణ జరుగుతోంది. కాగా, ఇప్పటివరకు ఈ మూవీ కాస్టింగ్ పై ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. 18 ఏళ్ల తర్వాత టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చినా అలనాటి తార ఒకరు ఈ సినిమాలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ ఆమె ఎవరంటే..సినిమా థియేటర్లు యంగ్ డేస్ లో కోలీవుడ్, మాలీవుడ్, టాలీవుడ్ లలో తన అందం, అభినయంతో అలరించిన స్టార్ హీరోయిన్ శోభన. ఆమె 18 ఏళ్ల గ్యాప్ తర్వాత ప్రభాస్ 'కల్కి' సినిమాలో 'మరియమ్' పాత్రతో రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆమె బాలయ్య 'అఖండ 2' సినిమాలో ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఆ పాత్రా ఒక సన్యాసిని అని టాక్. ఇప్పటికే ఆమె బాలయ్యతో నారి నారి నడుమ మురారి వంటి చిత్రాలలో యాక్ట్ చేసింది. మరోవైపు కొన్నిరోజుల క్రితం డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "మహా కుంభమేళాలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయి. దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. షూట్ కోసం మేము ఇక్కడికి వచ్చాం. అఘోరా నేపథ్యంలో సాగే కథ ఇది. సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించేందుకు వచ్చాం. జనవరి 11 నుంచి ఇక్కడే ఉన్నాం. ఈ రోజుతో ఇక్కడ షూట్ పూర్తవుతుంది. నాగసా?ధువులు, అఘోరాలను కలిశాం. మా ప్రయత్న లోపం లేకుండా చిత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల శ్రమిస్తున్నాం" అన్నారు. 2021లో బాలకృష్ణ, బోయపాటి శ్రీనుల కాంబినేషన్‌లో వచ్చిన అఖండ చిత్రానికి కొనసాగింపుగా అఖండ-2: తాండవం తెరకెక్కుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని సమర్పకులు. బోయపాటి, బాలయ్య కాంబోతో వస్తున్న నాలుగో చిత్రమిది. సెప్టెంబర్ 25న ఈ చిత్రానికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ లతో పాటు అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పని చేస్తున్నారు.

## చిక్కుల్లో రిషబ్ షెట్టి.. 'కాంతార'
# మూవీ టీమ్‌పై కేసు నమోదు!



నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'కాంతార' చిత్రం చిక్కుల్లో పడింది. ఈ సినిమాకు ప్రీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. కాంతారకు ముందు ఏం జరిగిందనే కథాశంతో ఈ సినిమా రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. కర్ణాటకలోని అటవీ ప్రాంతాల్లో ఈ సినిమాను షూట్ చేస్తున్నారు. అయితే అడవిలో షూటింగ్ చేయడం వలన అటవీ ప్రాంతం నాశనం అవుతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మూవీ షూటింగ్‌కి గ్రామ శివార్లలోని ఖాళీ మైదానాల్లో ప్రభుత్వం అనుమతినివ్వగా.. చిత్రబృందం మాత్రం అక్రమంగా అడవిలోకి వెళ్లి షూట్ చేస్తుందని తెలిపారు. అంతేగాకుండా.. ఈ సినిమా షూటింగ్ కోసం పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్నారని దీనివలన అడవిలో ఉన్న పక్షులతో పాటు మూగజీవాలు భయాందోళనకి గురవతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అలాగే ఈ షూటింగ్ వలన పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. అయితే ఈ విషయంలోనే గ్రామస్థులకు చిత్రబృందంకి గొడవ జరిగింది. గ్రామానికి చెందిన ఓ యువకుడిపై చిత్ర బృందం దాడి చేసిందని తెలిపారు. దీంతో స్థానిక గ్రామస్థులంతా యెసలూరు పోలీస్ స్టేషన్ లో కాంతార చిత్రబృందంపై కేసు నమోదు చేశారు. చిన్న సినిమాగా వచ్చి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రం 'కాంతార' (%ఖుఖ్ఝుతీఖు%). 2022లో విడుదలైన ఈ చిత్రం దాదాపు రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఇదే సినిమాకు ప్రీక్వెల్) రాబోతుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710